
నీ తల్లికి, నీ భార్యకి పోట్లాటవస్తే నీవు ఎవరివైపు పలుకుతావు. పోట్లాట ప్రొద్దున్న వస్తే తల్లి వైపు, రాత్రికి వస్తే పెళ్ళాం వైపు



తున్నారు. వంట డ్యూటీపడిన నలుగురు దిబెన్యూలు పిండి పిసుకుతున్నారు.

వెంకన్నకు ఉత్తరం అందించి వెళ్ళి పోయాడు వార్డర్. చించి చదవబడిన ఉత్తరం. తెల్లటి పిండిచేతులతో ఉత్తరం మడతలు విప్పి చదువుకోసాగాడు.

మహారాజశ్రీ వెంకటరెడ్డి బావగారికి బావమరిది లచ్చంపతిరెడ్డి నమస్కారములతో వ్రాయించిన ఉత్తరం ఏమనగా....

మీ తల్లి సీతమ్మగారు పోయిన బుధవారంనాడు కాలంచేసింది. ఆమె సచ్చిపోయినప్పుడు ఆయినవాళ్ళం మనం ఎవరమూ లేము. ఇక వారం రోజులకు సచ్చిపోతదనంగ ఆమె నిన్ను ఎతుక్కుంటూ వచ్చింది. ఆమె 'నల్ల'మ్మ కాని 'పెరుగ'మ్మ కాని ముప్పయి రూపాయలు బిస్సువార్డీల కోసమని ఎనకేసింది.

ఆమెకు అయిదారు నెలలనుండి, నీరు సూపించి, కాళ్ళూ సేతులూ తంబాల్లాగ అయిపోయినయి.

"ఈ బొందిలో జీవుడు ఎల్లిపోయ్యేలోగా మా ఎంకన్నను ఒక్కసారి సూసి సచ్చిపోతా!... వాడ్ని ఎటుతిరిగీ ఇడిసి పెట్టరు. నేనే ఎల్లి సూసిరావాలి.... కొడుకుని ఇడిసిపెట్టేదాక నేను బతకను" అని సెబుతూండేది ముసలమ్మ

మీ అమ్మకు సదువురాదు కానీ సాలా దయిర్నం కలది.

నిన్ను సూడాలని బయలెల్లినప్పుడు– 'దగ్గరా దాపా.... నువ్వు ఒక్కదానివే పొయ్యేరాలేవు .. ఎక్కడయినా అర్దం బడిపోతే అక్కడ మనకు దిక్కెవడని–

